ఎవరి ఆత్రం వారిది

# ★ డాక్టరు పరీక్ష ★

ఓగేటి శివరామకృష్ణ

డాక్టరు గోపాలరావుగారిని ఓసారి చూసి, మంచి-చెడ్డా కాసేపు మాట్లాడుకుందామని వారి ఆస్పత్రి కెళ్ళా. ఇంతలో ఎవరో యిన్సూరెన్సు ఏజంటు రావుగారిదగ్గరకొచ్చి 'ఏమండోయ్ రావుగారూ! నాతాలూకు మనిషిఒకడు మీవద్దకు వస్తాడు. అత్యవసరమైన పనిమూలకంగా నే ఊరికెళుతున్నా. మిగిలిన కాగితాలన్నీ మేం తర్వాత పూర్తిచేసుకుంటాంగాని మీరుమాత్రం ముందు మెడికల్ రిపోర్టు తయారుచేసి అతన్నిపంపించెయ్యండి. మిమ్మల్ని కలుసుకోటం అతడికి చాలాకష్టం. వెంటనే పంపించివెయ్యాలి. అని యేమేమో యేజంటుగారు చెప్పబోతుంటే మా డాక్టరుగారు 'ఓ, దానికి మేం సిద్ధం. అయితే యెన్నివేల పద్దు?' అని ప్రశ్నించారు.

'ఆఁ... పదివేలకు!

'బాగుంది. చాలాపెద్దపద్దే కొట్టారే - సరే యేమైనా మీ కెరుగున్న గుర్తులేమైనా ఉంటే చెప్పండి అతగాడినిగురించి, రిపోర్టులో వ్రాయడానికి వీలుంటుంది.'

'అ... నాకవతల అత్యవసరమైనపని. క్షమించండి. అతడు వస్తాడుగా. మరిసెలవు' అంటూ నిష్క్రమించారు ఏజంటుగారు.

ఓగంటకాలం గడచింది. ఎవరో నలభై సంవత్సరాల నల్లటివ్యక్తి, కొంచెం పల్లెటూరివేషంలో ఉన్నవాడు అప్పటిదాకా కాలుస్తున్న చుట్టముక్క అవతల పారేసి లోపలికొచ్చి గోపాలరావు డాక్టరుగారు మీరేనా అని, నావయిపు తిరిగి ప్రశ్నించాడు.

'ఆఁ, అవును. ఆయనే, అన్నాను నేను'

'నన్ను రంగారావుగారు పంపించారు'— అన్నాడా వ్యక్తి.

'ఓహో, ఆ వ్యక్తి మీరేనా. ఇందాక ఓ గంట క్రితమే వచ్చారు. ఆయన చెప్పినది మిమ్మల్నిగురించే నన్నమాట. ఒక్క-అరగంటలో పంపించి వేస్తా' అన్నారు డాక్టరుగారు.

'అ, అవునండి. నాకసలిలాంటి ఉద్దేశం కల్లటము లేదే. యీ సంగతి రంగారావుగారితో చెప్పా. ఆయనేముందు మీదగ్గర కెళ్ళమన్నారు'

'ఓ బాగుంది. ఓ నిముషం ఆగండి. ముందు ఈయన్ని పంపించి, మనం వ్యవహారంలోకి దిగుదాం' అని అంటూ డాక్టరుగారు నావైపు చూశాడు. 'ఊఁ దానికంటేనా' అన్నా నేను.

డాక్టరుగారు డ్రాయరులోంచి, పొడుగుపాటి, తెల్లటి యింగ్లీషుఫారం తీసి వ్రాయడానికి ఉపక్రమిస్తూ, ఆయనవైపు చూస్తూ 'మీ పేరేమిటి' అని ప్రశ్నించారు.

'సాంబయ్య'

'వృత్తి?'

'అంటే ఏం లేదండి, వ్యవసాయమే'-అంటూ తెల్లబోయాడా వ్యక్తి.

'మీ పుట్టిన తేదీ జ్ఞాపకం ఉందా?'

'నాకు గుర్తు లేదండి.'

'పోనీలెండి బిడ్డలెంతమంది?'

'ఆరుగురు మొగపిల్లలు- ముగ్గురాడపిల్లలూ.'

'ఆస్తి యేమాత్రం ఉంది.'

'ఏదో పాతిక యెకరాలుందండి.'

'బాగుంది. మీరు రోజుకెన్ని సిగరెట్లు కాలుస్తారు?'

'సిగరెట్లు కాల్చనుగానండి, చుట్టలు రోజుకు నాలుగు అయిదు కాలుస్తాను.'

'బాగుంది...కలరా గాని మసూచి గాని యెప్పుడైనా పడ్డారా?'

'లేదండి—'

'పోనీలెండి...అవి మేం యోచించి తరువాత పూర్తిచేసుకుంటాం- ఓసారి కొలతలు తీసుకోవాలీ అని ఆయనను తనతో గదిలోనికి తీసుకువెళ్ళి కొలతలు వగైరాలు చూసి, వచ్చి అన్నీ

కాగితంమీద వేశారు డాక్టరుగారు.'

'చిత్తం' అంటూ ఆయన చెప్పినట్లుగా చేశాడు వ్యక్తి.

'సరే యింతవరకూ బాగానే ఉంది ... ఇక్కడ మీరు సంతకం చెయ్యాలి...సంతకం యివి పూర్తిచేసిన తర్వాత చేయచ్చు లెండి. ముందు మీకేమయినా దుర్గుణాలుంటే చెప్పండి' అని డాక్టరు గారనటంతోటే, అప్పటివరకూ నోరు కట్టుపడినట్లుగా ఉన్న ఆ వ్యక్తి యీ విధంగా చెప్పగలిగాడు.

'ఆ యేం లేదండి. ఆరు మాసాలనుంచి అను కొంటున్నా. నానాటికి అశ్రద్ధ హెచ్చయి పోతోంది. ఏం చెయ్యను. ఓమూరెప్పుడో రంగా రావు గారితో చెప్పా. ఆయన ఆలోచించి యీలా మీవద్దకు పంపించారు. అంతకన్న మరేం లేదు. బాగానే చదవగల్ను, కాని ఈ మధ్య మధ్య బొత్తిగా కన్పట్టంలేదు.

'అలాగా' అన్నారు డాక్టరు గారు.

ఆ ఆసామీ తిరిగి ప్రారంభించాడు: "డబ్బుకు లక్ష్యపెట్టేవాడిని కాను. రంగారావు గారితో కూడా చెప్పా. ఆయన మూలంగానే మీ దగ్గరకు వస్త. అసలు మిమ్మల్ని గురించి నాకు తెలిసియుండేది కాదు, ఆయన చెప్పక పోతే. సరిగ్గా సాయకాలం అయ్యేటప్పటికి యీ మధ్య అక్షరాలు కన్పించటం లేదండి. తగినకళ్ళజోడు, నాకు కుదిరేది, మీరు పరీక్షచేసి యేర్పాటు చెయ్యాలి!

'ఓ దానికేం యింతకీ యిందులో పూర్తి చేయవల్సిన కాలసంగతి యేంగాను' అన్నారు సంభాషణ కడ్డుగా డాక్టరుగారు.

నాకు వాళ్ల సంభాషణ వింటూంటే మతి పోయినట్లే అయింది:

'కళ్లు జబ్బువని వ్రాయండి. అంతకంటె యింకేం వ్రాస్తారు? ఇంతకీ తెలియక అడుగు తున్నా. ఈ కాగితం మీ ఫైల్లో ఉండాలా?'

'కాదండీ పైకి పంపించాలి.'

'ఎందుకూ?'

'పైకి పంపిస్తే, వారు మీరు తగినవారని ఋజువుచేస్తూ మీ ఆరోగ్యమూ, మీ శరీరమూ మంచివని వ్రాస్తే, మీ రనుకొన్న అడ్డు తీరిపో తుంది. మీరు కట్టేయవలసిన డబ్బు వెంటనే కట్టేయచ్చు. అయినా యిదంతా నాయకత్వా నికే లెండి. వాళ్ళు చూసేదీలేదు, చేసేదీలేదు, ఎందుకయినా మంచిదని'

'కోపగించకండి-మీరు మాట్లాడేదేమో నా కేమీ అర్థం గావటంలేదు. అసలు విషయం యేమిటో విపులంగా చెబుదురూ' అన్నాడా ఆసామీ.

'ఏముందయ్యా! మిమల్ని రంగారావుగా రేనా ఇక్కడకు పంపుతా'-కోపంతో డాక్టరుగా రన్నారు.

'అవునండి'

'ఆయన చెప్పిన పని చేస్తున్నా.'

'ఆయన యేమని చెప్పారండి?'—అని ప్రశ్న వచ్చింది.'నా మాట అబద్ధం అనుకుంటున్నా వటయ్యా. ఎవరో వ్యక్తి, నన తాలూకు, వస్తా డనీ, ఆయన్ని పరీక్షించి వెంటనే పంపిచేయ వల్సిందనీ—'

'ఏమో నాకదేమో తెలియదు-కన్ను జబ్బు గానుండి నే యిక్కడికివస్తే, మీరా గొడవంతా చెప్తారేమిటి?'-ఆ వ్యక్తి ధైర్యంతో ఆమాట లన్నారు.

'ఇంతకీ అయితే మీరు యిన్స్యూరెన్సు చేయు టానికి వచ్చినవారుకాదన్న మాట'—డాక్టరుగారు బాధపడుతూ అన్నారు.

'అవును. మీరు మాట్లాడే మాటలు నిజంగానే నాకు అర్థమవటంలేదు. నే కండ్ల వైద్యం చేయించుకొనే తలంపుతో యిక్కడికి వచ్చా. ఇందాకటినుంచీ ఆ విషయమే మీకు మనవి చేస్తున్నా! రంగారావుగారు సుమారు పదిహేను రోజులక్రితం నాతో మాట్లాడుతూ మీదగ్గరకు వెళ్ళమన్నారు. ఇల్లావచ్చా. ఇదీ సంగతి' అన్నాడా వ్యక్తి.

'అబ్బ - చంపావయ్యా' అన్నా మాట బైటకు రాకుండా.

'అనవసరంగా మిమ్మల్ని బాధ పెట్టానే! మరో విధంగా తలచరుగద. అయిదు నిము షాల్లో పంపించేస్తా ఇంత క్రితం రంగా రావుగారు అన్న ఆవ్యక్తి మీరే అనుకోటంవల్ల యింతదూరం రావటం జరిగింది-సరే కండ్లకు జబ్బు యెంతకాలంనుంచి?' తిరిగి అని ప్రశ్నిం చారు, డాక్టరుగారు.